

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
పోలవరం(రంపచోడవరం)జిల్లా

శనివారం,31 జనవరి 2026 8 పేజీలు


## మన జిల్లా మేధస్సుకు

# లోకేష్ జేజేలు!





- జిల్లా విద్యార్థులు రూపొందించిన 20 అద్భుత ప్రయోగాలను స్వయంగా పరిశీలించిన మంత్రి
- రూ.10 కోట్లతో అత్యాధునిక 'నందనం' వసతి గృహం ప్రారంభం
- రూ.31 కోట్లతో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ పనులకు శ్రీకారం
- పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా విద్యాబోధన.. ఉద్యోగ సృష్టికర్తలుగా ఎదగాలని పిలుపు

"పట్టా చేతికొస్తే చదువు ముగిసినట్లు కాదు.. లోకానికి దిక్సూచిగా మారినప్పుడే మీ విద్యకు సార్థకత!" అంటూ మంత్రి లోకేష్ కాకినాడ జేఎన్టీయూ విద్యార్థుల్లో సరికొత్త నిప్పు కణికలు నింపారు. ఓటమిని చూసి కుంగి పోవద్దని, అది గెలుపు నేర్పే మొదటి పాఠమని ఆయన చెప్పినతీరు జిల్లా యువత లో సరికొత్త ఆత్మవిశ్వాసాన్ని నింపింది. కాకినాడ తీరంలో విద్యా కెరటంలా ఎగిసిన ఈ ప్రసంగం, అపజయాలను విజయ సోపానాలుగా మార్చుకునే ధైర్యాన్నిచ్చింది. కేవలం పట్టభద్రులుగా కాకుండా, ప్రగతి సారథులుగా ఎదగాలన్నమంత్రి పిలుపుతో జేఎన్టీయూ ప్రాంగణం ఉత్సాహంతో ఉరకలేసింది. నవ్యాంధ్ర నిర్మాణంలో యువతే ప్రధాన వారధులని చాటి చెబుతూ, జిల్లా మేధస్సుకు లోకేష్ జేజేలు పలికారు.

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :**

### జేఎన్టీయూ విద్యార్థుల ఆవిష్కరణలకు మంత్రి ఫిదా..

### "మీరే రేపటి నాయకులు.. వైఫల్యానికి భయపడొద్దు"

### - స్ఫూర్తినింపిన 'హలో లోకేష్' ముఖాముఖి

కాకినాడ జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయ ప్రాంగణం శుక్రవారం ఉత్సాహంతో ఉరకలేసింది. మన జిల్లా విద్యార్థుల మేధస్సును, సృజనాత్మకతను చూసి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ అబ్బురపడ్డారు. 'హలో లోకేష్' కార్యక్రమం లో భాగంగా విద్యార్థులతో నేరుగా ముచ్చటించిన ఆయన, మన జిల్లా యువత రాష్ట్రానికే దిక్సూచిలా మారాలని ఆకాంక్షించారు. కేవలం పట్టాలు అందుకోవడమే లక్ష్యం కాదని, సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే ఆవిష్కర్తలుగా ఎదగాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

**ప్రయోగాలకు మంత్రి ప్రశంసలు..**క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో మన జిల్లా విద్యార్థులు చూపిన ప్రతిభ మంత్రిని కట్టిపడేసింది. కృత్రిమ

- తరువాయి 2లో..

## కడియం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో

# రెండో రోజూ ఏసీబీ ప్రకంపనలు!

- ఏసీబీ కార్యాలయంలోనే సబ్ రిజిస్ట్రార్ విచారణ..
- రాజమండ్రి గుమస్తా నెట్‌వర్క్ గుట్టు రట్టు..
- లోతుగా కదులుతున్న డొంక!





**సూర్య ఇన్వెస్టిగేషన్ బ్యూరో ఉమ్మడి గోదావరి జిల్లాలు :**

కడియం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు చేపట్టిన దాడులు రెండో రోజు కూడా కొనసాగుతున్నాయి. గురువారం ప్రారంభమైన ఈ సోదాలు శుక్రవారం వరకు సాగాయి. గత ఐదు రోజులుగా ఇక్కడ జరిగిన 22-ఎ నిషేధిత భూములు రిజిస్ట్రేషన్ల వెనుక ఉన్న భారీ కుంభకోణంపై అధికారులు దృష్టి సారించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, ప్రైవేట్ వ్యక్తుల అండతో సాగించిన ఈ 'అర్ధరాత్రి దందాల'పై విచారణ వేగవంతమైంది.

నిదానంగా పంచనామా.. స్టాంప్ డ్యూటీ ఎగవేతపై ఆరా! ప్రస్తుతం ఏసీబీ అధికారులు అత్యంత నిదానంగా, పకడ్బందీగా 'పంచనామా' తయారు చేస్తున్నారు.

- రిజిస్ట్రేషన్ల జాబితా: గత ఐదు రోజుల్లో ఏయే సర్వే నంబర్ల భూములు రిజిస్ట్రేషన్ అయ్యాయి? వాటి యజమానులు ఎవరు? అనే పూర్తి జాబితాను అధికారులు సిద్ధం చేస్తున్నారు.

- స్టాంప్ డ్యూటీ దోపిడీ: ఈ విచారణలో ప్రధానంగా స్టాంప్ డ్యూటీ తగ్గించి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టిన వ్యవహారంపై అధికారులు ఆరా తీస్తున్నారు. భూమి విలువను తక్కువ చేసి చూపడం ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన రాబడిని ప్రైవేట్ వ్యక్తులకు, అధికారులకు ముడుపుల రూపంలో మళ్లించారా అనే కోణంలో ప్రతిడాక్యుమెంట్‌ను క్షుణ్ణంగా పరిశీలిస్తూ పంచనామాలో పొందుపరుస్తున్నారు.

- తరువాయి 2లో..

## కాకినాడలో నారా లోకేష్‌కు

# అఖండ స్వాగతం

- ఎమ్మెల్యే కొండబాబు ఆధ్వర్యంలో జనసంద్రమైన నాగమల్లి తోట





**ఉమ్మడి గోదావరిజిల్లాల సూర్య బ్యూరో :** రాష్ట్ర విద్య, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బాబు మంత్రి హోదాలో తొలిసారి కాకినాడ నగరానికి విచ్చేయడంతో జిల్లా రాజధాని జనసంద్రమైంది. ఈ పర్యటనను పురస్కరించుకుని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు, అభిమానులు నాగమల్లి తోట జంక్షన్ వద్ద లోకేష్ బాబుకు అఖండ స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కొండబాబు స్వయంగా ముందుండి భారీగజమాలతో మంత్రిని ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ.. లోకేష్ బాబు అడుగుజాడల్లో ఇకపై కాకినాడ అభివృద్ధి పరుగులు పెడుతుందని, నగర యువతకు ఐటీ రంగంలో గొప్పభవిష్యత్తు లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కొండబాబు పిలుపుతో వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు, అభిమానుల కోలాహలంతో నాగమల్లి తోట జంక్షన్ కిక్కిరిసిపోయింది. బాణాసంచా పేలుళ్లు, డప్పువాయిద్యాలహోరు, "జై లోకేష్..జై కొండబాబు"అన్ననినాదాలతో ఆ ప్రాంత మంతా మారుమోగింది. తనపై చూపిస్తున్న

- తరువాయి 2లో..

# హుకుంపేట సాటిలైట్ సిటీలో రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు

- హుకుంపేట గ్రామంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సి.సి. రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ పనుల ప్రారంభం
- గ్రామీణ ప్రాంతాలకు పట్టణ సౌకర్యాలు, హుకుంపేటలో అభివృద్ధి పనులకు శ్రీకారం
- పేదల నివాస ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం
- సాటిలైట్ సిటీపై ప్రత్యేక దృష్టి
- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** హుకుంపేట సాటిలైట్ సిటీ ప్రాంతంలో సుమారు రూ.6 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రాజమహేంద్రవరం రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. శుక్రవారం హుకుంపేట గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పేదలు, మధ్యతరగతి ప్రజలు నివసించే ప్రాంతాల్లో అభివృద్ధి పనులను పెద్ద ఎత్తున చేపడుతోందని అన్నారు. శంఖుస్థాపనలకే పరిమితం కాకుండా, నేరుగా ప్రారంభోత్సవాలు నిర్వహిస్తూ పనులను వేగవంతం చేస్తున్నామని తెలిపారు.పట్టణాలకు ధీటుగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా రహదారుల అభివృద్ధి చేపడుతున్నామని, అందులో భాగంగా సిమెంట్ రోడ్ల నిర్మాణం జరుగుతోందని పేర్కొన్నారు. రుడా నిధులు రూ.95 లక్షలతో రహదారి నిర్మాణ పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పంచాయితీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం రూరల్ మండలం హుకుంపేట గ్రామంలో 2025-26 సంవత్సరానికి గాను ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సి.సి. రోడ్లు, సి.సి. డ్రెయిన్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పిట్టలవాని చెరువు నుండి వినాయకుడి గుడి వరకు సి.సి. రోడ్డు నిర్మాణం రూ.18.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టగా, గొర్రెల రమణ ఇంటి నుండి రోహిత్ ఇంటి వరకు, పార్వతి ఇంటి నుండి వై. సీతారత్నం ఇంటి వరకు తదితర ప్రదేశాలలో సి.సి. రోడ్లు మరియు సి.సి. డ్రెయిన్ల నిర్మాణ పనులు రూ.49.00 లక్షల అంచనా వ్యయంతో 30-01-2026 న ప్రారంభించారు. ఈ పనుల ద్వారా గ్రామ మౌలిక సదుపాయాలు మెరుగుపడి ప్రజలకు సౌకర్యం కలగనుంది. పునరావాస కేంద్రాల్లో అమలు చేస్తున్న విధానంలోనే సాటిలైట్ సిటీ ప్రాంతంలో కూడా అభివృద్ధి పనులు ప్రతిపాదించి, ఏ, బి, సి, డి బ్లాకుల్లో ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. హుకుంపేట పంచాయతీ పరిధిలో నిధుల కొరత, మసీదు, శ్మశాన వాటిక, డ్రైనేజ్ ఔట్‌లెట్లు లేకపోవడం వంటి సమస్యలపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పిట్టలవాని చెరువు కాటన్ కాలం నుంచి ఉన్న డ్రెయిన్ ఆక్రమణకు గురైందని, వరలక్ష్మీ కాలనీ నుంచి చెరుకూరి గార్డెన్ వరకు ఉన్న డ్రెయిన్ ఆవ కాలువలో కలవాల్సి ఉన్నప్పటికీ పూడ్చివేత జరుగుతోందని తెలిపారు. పుణ్యక్షేత్రం, సాటిలైట్ సిటీ నుంచి వచ్చే డ్రెయిన్ నీటిని ఆవ ఛానల్ ద్వారా మళ్లిస్తేనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని చెప్పారు.గోదావరి గట్టు నుంచి పుణ్యక్షేత్రం వరకు, బొమ్మూరు ప్రధాన రహదారి మార్గం అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని, తద్వారా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. వృత్తిపరమైన కుటుంబాలకు ఉపాధి అవకాశాలు పెంచే విధంగా నైపుణ్య శిక్షణ అందించాల్సిన అవసరం ఉందని, జీవనోపాధి కోసం వలస వెళ్తున్న వారికి సరైన మార్గదర్శనం ఇవ్వాలన్నారు. రానున్న రోజుల్లో రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గాన్ని దశలవారీగా అభివృద్ధి చేసి, రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆదాయం లేని పంచాయతీల్లో కూడా అభివృద్ధి పనులు చేపడతామని చెప్పారు. సాటిలైట్ సిటీ ప్రాంతంలో పన్నులు పెంచే అవకాశం లేదని, ఇక్కడ పేద ప్రజలు అధికంగా నివసిస్తున్నందున నిధుల విడుదల కోసం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శానిటేషన్ సిబ్బంది కొరతను గుర్తించి నియామకాలు చేపట్టామని, వారి ద్వారా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు.

# ఏలేశ్వరంలో బాబూజీకి ఘన నివాళి

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** పట్టణంలోని షిరిడి నగర్‌లో ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహం వద్ద బాపూజీ వర్ధంతి సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఆర్యవైశ్య ఉపాధ్యక్షుడు గొల్లపూడి త్రిమూర్తులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు, సిహెచ్చి చైర్మన్ వాగు రాజేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వాగు రాజేష్ మాట్లాడుతూ గాంధీజీ అహింసా మార్గంలో స్వతంత్రం తీసుకొచ్చారు. కాబట్టి మనం ఎంతో స్వేచ్ఛగా బతుకుతున్నామని స్వతంత్ర ఉద్యమంలో అయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.

# కడియం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో రెండో రోజూ ఏసీబీ ప్రకంపనలు!

మొదటిపేజి తరువాయి

రెండో రోజు విచారణలో తేలిన కీలక అంశాలు:

- రాజమండ్రి గుమస్తాపై విచారణ: రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే ఒక గుమస్తా (జూనియర్ అసిస్టెంట్) పాత్రపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. కడియం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నిషేధిత భూముల లావాదేవీలు జరిగిన సమయంలో, ఆయనకు ఉన్న సాంకేతిక ప్రమేయంపై అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నట్లు సమాచారం.
- 22-ఎ భూముల వ్యవహారం: కడియం పరిధిలోని లంక భూములను ప్రభుత్వ నిషేధిత జాబితాలో ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా రిజిస్టర్ చేసినట్లు ఆధారాలు సేకరించారు. దీనికోసం గత ఐదు రోజులుగా రాత్రి వేళల్లో జరిగిన కార్యకలాపాలపై పూర్తి స్థాయి డేటాను విశ్లేషిస్తున్నారు.
- ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం: కార్యాలయంలో అనధికారికంగా ఉన్న ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులను కూడా అధికారులు విచారిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లు మరియు కంప్యూటర్ డేటా ద్వారా కుంభకోణం మూలాలను వెలికితీసే పనిలో ఉన్నారు.

గురువారం నాటి దాడుల నుండి శుక్రవారం వరకు..

- గురువారం రాత్రి: ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసినప్పుడు కార్యాలయంలో కంప్యూటర్లు ఆన్ చేసి ఉండటం, బయటి వ్యక్తులు కార్యకలాపాల్లో పాల్గొనడం వంటి అంశాలను అధికారులు గుర్తించారు. అక్కడ లభించిన నగదుపై క్లారిటీ రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు.
- శుక్రవారం విచారణ: సబ్ రిజిస్ట్రార్ లక్ష్మిని మరియు రాజమండ్రి కార్యాలయ గుమస్తాను ఏసీబీ కార్యాలయానికి తరలించి అధికారులు సుదీర్ఘంగా విచారిస్తున్నారు. ఆమె వద్ద ఉన్న కీలక పత్రాలు మరియు డైరీలోని అంశాలపై విచారణ సాగుతోంది.
- ఈ క్షణం వరకు: అధికారికంగా ఎటువంటి అరెస్టులు జరగలేదు. ఏసీబీ కార్యాలయంలోనే విచారణ కొనసాగుతోంది. సేకరించిన డాక్యుమెంట్లు మరియు నిందితుల వాంగ్మూలం ఆధారంగా తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

**విశ్లేషణ: విచారణలో కీలకంగా మారిన 'గుమస్తా' పాత్ర!**

జిల్లా కార్యాలయంలో ఉంటూ కడియం కార్యాలయ వ్యవహారాల్లో ఈ గుమస్తా ఏ మేరకు జోక్యం చేసుకున్నారు? సర్వర్ యాక్సెస్ మరియు 22-ఎ భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఆయన పాత్ర ఏమిటనేది ఇప్పుడు ఏసీబీ విచారణలో ప్రధానాంశంగా మారింది. సబ్ రిజిస్ట్రార్ లక్ష్మి మరియు ఈ గుమస్తా మధ్య ఉన్న నెట్‌వర్క్‌ను ఛేదిస్తే మరిన్ని నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**ప్రజల సూటి ప్రశ్నలు:**

- పనివేళలు దాటిన తర్వాత సర్వర్లు ఓపెన్ అవుతున్నా ఉన్నతాధికారులకు ఎందుకు సమాచారం లేదు?
- స్టాంప్ డ్యూటీ తగ్గించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన అధికారులపై రికవరీ చర్యలు ఉంటాయా?
- ఏసీబీ స్వాధీనం చేసుకున్న రికార్డుల ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు ఏమిటి? ఇది ప్రజల్లో మెదులుతున్న ప్రశ్నలు.. దీనికి అధికారులు సమాధానం చెప్పాలి.

"విచారణ ముమ్మరం.. రాజమండ్రి, కడియం కార్యాలయాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీని ఏసీబీ పరిశీలిస్తోంది. విచారణ అనంతరం పూర్తి వివరాలతో ఏసీబీ అధికారులు అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది."

# మన జిల్లా మేధస్సుకు లోకేష్ జేజేలు!

మొదటిపేజి తరువాయి

మేధ, ఆక్వా సాంకేతికత, వ్యవసాయ రంగాల్లో విద్యార్థులు చేసిన ప్రయోగాలను ఆయన ఒక్కొక్కటిగా అడిగి తెలుసుకున్నారు. "కాకినాడ విద్యార్థుల ఆలోచనలు ప్రపంచ స్థాయిని సవాల్ చేసేలా ఉన్నాయి. మీలాంటి ప్రతిభావంతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది" అని లోకేష్ భరోసా ఇచ్చారు.

**అపజయం గెలుపుకు పునాది**

విద్యార్థులలో ఉన్న ఓటమి భయాన్ని పోగొడుతూ మంత్రి చేసిన వ్యాఖ్యలు జిల్లా యువతలో కొత్త ఉత్తేజాన్ని నింపాయి. "ఒక్కసారి విఫలమైతే అంతా అయిపోయినట్లు కాదు. అపజయం అంటే నేర్చుకోవడంలో అది మొదటి అడుగు అని గుర్తుంచుకోండి. మీలో కొత్త ఆలోచన ఉంటే ధైర్యంగా ముందుకు రండి, ఆ ఆలోచనను పరిశ్రమగా మార్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది" అని హామీ ఇచ్చారు.

**జిల్లా కేంద్రానికి భారీ నిధులు**

కాకినాడ జేఎన్టీయూకే అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసింది. రూ.31 కోట్ల భారీ నిధులతో క్యాంపస్ ముఖచిత్రాన్ని మారుస్తున్నారు. పది కోట్ల రూపాయలతో నిర్మించిన 'నందనం' వసతి గృహాన్ని మంత్రి ప్రారంభించారు. ఇది 252 మంది విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి వసతిని కల్పించనుంది. అలాగే 21 కోట్ల రూపాయలతో క్యాంపస్ లోపల చేపట్టిన అధునాతన సిమెంట్ రోడ్లు, మురుగునీటి పారుదల వ్యవస్థ జిల్లా విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా మారనుంది.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పులు తెస్తామని, హరిత హైడ్రోజన్, క్వాంటం కంప్యూటింగ్ వంటి భవిష్యత్ రంగాల్లో మన జిల్లా విద్యార్థులు రాణించాలని కోరుతూ మంత్రి తన పర్యటనను విజయవంతంగా ముగించారు.

# కాకినాడలో నారా లోకేష్‌కు అఖండ స్వాగతం

మొదటిపేజి తరువాయి

ఈ అపారమైన అభిమానానికి మంత్రి లోకేష్ ముగ్ధులయ్యారు. ఎమ్మెల్యే కొండబాబు నేతృత్వంలో కాకినాడ నగరాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామని, కూటమి ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ భారీ స్వాగత కార్యక్రమం కాకినాడ రాజకీయాల్లో కొత్త చరిత్రను లిఖించడమేకాకుండా, రాబోయే రోజుల్లో నగరం పారిశ్రామికంగా, విద్యాపరంగా అగ్రపథాన నిలుస్తుందనే నమ్మకాన్ని ప్రజల్లోనింపింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు అభిమానులు, కూటమి నేతలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అజీమా జహారమ్మ సంస్థ ద్వారా... రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నవమి పీఠాధిపతి డా. ఉమర్ ఆలీషా మాతృ మూర్తి జేహర భేగం 8వ వర్ధంతి సంద్భంగా అజీమా జహారమ్మ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు మరియు రొట్టెలు సంస్థ అధ్యక్షులు అహ్మద్ ఆలీషా వారి సోదరులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అహ్మద్ ఆలీషా మాట్లాడుతూ... మా అమ్మ మా మధ్య లేకపోయినా ఎప్పుడూ మా ఆలోచనల్లో వుంటారని, ఆమే చేసిన అన్న దానం, వస్త్ర దానం మరెన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు. వాటిని కొనసాగిస్తూ అమ్మ గారు అభౌతికంగా మన మద్యే వున్నారు అనే విధంగా అజీమా జహరమ్మ సేవా సంస్థ ద్వారా ఆమే ఆశయాలను కొనసాగించాలనే ఉద్దేశంతో ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రిలో 200 మందికి, కాకినాడ ఉమా మనోవికాస కేంద్రంలో మానసిక వికలాంగులకు మరియు శ్రావణి వృద్ధ ఆశ్రమంలో పాలు, పళ్ళు మరియు రొట్టెలు పంపిణీ చేయటం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కీర్తి ప్రియ మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో బ్రతికి ఉన్న తల్లి తండ్రులనే వృద్ధ ఆశ్రమాల్లో వేస్తున్నారని, అలాంటిది ఈరోజు వారి తల్లి గారు వర్ధంతి సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు, రొట్టెలు పంపిణీ చేశారని, అంతే కాకుండా మేము అడగగానే మినరల్ వాటర్ ప్లాంట్ ఇవ్వటం జరిగిందని, మా ఆసుపత్రికి ఏ అవసరం ఉన్నా వారి సంస్థ నుండి ఏర్పాటు చేయటం జరిగిందని, సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు అహ్మద్ అలీషా, కబీర్షా, హుస్సేన్ షా, ఖలీల్, పీఠం సభ్యులు అల్లవరపు నగేష్, రేఖా ప్రకాష్, సానబోయిన కృష్ణ కుమార్,పెదపూడి చంటి మరియు పీఠం సభ్యులు పాల్గొన్నారు.

# కొనుగోలుదారులకు పూర్తి నమ్మకం 'ఆకుల జ్యూయలర్స్'

**- జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీనివాస్**
**- లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** గత 20 సంవత్సరాలుగా ఆకుల జ్యూయలర్స్ ప్రారంభించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొందని కొత్తపేట జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ పేర్కొన్నారు.

అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా మన్యం కాంప్లెక్స్‌లో ఇటీవల ఆధునీకరణ చేసి టీడీపీ నాయకులు ఆకుల రామకృష్ణ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం ఆకుల జ్యూయలర్స్ షాపు యజమాని వరగోగుల వెంకటేశ్వరరావు సత్యవేణి తమ తనయుడు సూర్యవంశీ ఏర్పాటు చేసిన బహుమతి ప్రధానం కార్యక్రమంలో బండారు శ్రీనివాస్, సీనియర్ టిడిపి నాయకులు ధర్నాల రామకృష్ణ, ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి సమాజంలో వ్యాపార సంస్థలు పోటీతత్వంలో ముందుకు వెళ్లుతున్న నేపథ్యంలో ఆకుల జ్యూయలర్స్ వినూత్నమైన రీతిలో కొనుగోలుదారులకు బహుమతులు ప్రకటించడం వ్యాపారం అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. నాణ్యత విషయంలో రాజీలేకుండా కొనుగోలుదారులకు పూర్తి నమ్మకం కలిగించి రావులపాలెంలోనే జ్యూయలరీ షాపు అంటే ఆకుల జ్యూయలర్స్ అనే స్థాయికి రావడం ఆనందంగా ఉందన్నారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం మొదటి బహుమతి రూ.లక్ష తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన దీపికా గెలుపొందారు. ద్వితీయ బహుమతి ఆత్రేయపురం మండలం మెర్లపాలెంకు చెందిన మెర్ల లక్ష్మీపతి రూ.50 వేలు గెలుపొందగా తృతీయ బహుమతి జి.చైతన్య ఈతకోట రూ.25 వేలు గెలుపొందారు. అలాగే కన్సులేషన్ బహుమతులు 5 మంది 5 గ్రాములు గెలుపొందారు. బహుమతులను విజేతలకు బండారు శ్రీనివాస్, ధర్నాల రామకృష్ణ చేతులు మీదుగా అందచేసారు. ఈ కార్యక్రమంలో బోయిడి వెంకన్నబాబు (బద్రి), వ్యాపారస్తులు, కొనుగోలుదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాత్ముని ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

**- దేశానికి దిశానిర్దేశం చేసిన మహనీయుడు గాంధీజీ**
**- వర్ధంతి కార్యక్రమంలో నివాళులర్పించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులతో కలిసి మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. అహింస, సత్యం, త్యాగం అనే ఆయుధాలతో ప్రపంచానికే దిశానిర్దేశం చేసిన మహనీయుడు గాంధీజీ అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య సాధనలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన బోధించిన విలువలను నేటి యువత ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో గాంధీజీ సిద్ధాంతాలు మరింత ప్రాసంగికమని, సామాజిక సమానత్వం, శాంతి, నైతిక విలువల స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవల్లి శివ, కూటమి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మహాత్మునికి అంజలి ఘటించారు.

# శ్రీ వన దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హూమం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో, క్షేత్ర పాలకురాలిగా విరాజిల్లుతున్న, శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయంలో, శుక్రవారం సందర్భంగా ఘనంగా చండీ హోమం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు శ్రీ వనదుర్గ అమ్మవారిని వివిధ రకముల పుష్పములతో అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు, వ్రత పురోహితులు, అమ్మవారికి శ్రీ సూక్తం, పురుష సూక్తం, మూల మంత్రములు, నవగ్రహ అర్చన నిర్వహించి, 11 గంటలకు పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహించిన భక్తులకు, వేద పండితులు వేద ఆశీర్వచనం గావించగా, ఆలయ అర్చకులు, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, ప్రధాన అర్చకులు, ఆలయ అర్చకులు, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలి

**- మహాత్మా గాంధీ 78వ వర్ధంతి వేడుకలు**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని మహాత్మా గాంధీ కళాశాల కస్పాండెంట్ సెక్రటరీ పి.ఎస్.రాజు అన్నారు. మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేశారు. అలాగే వల్లీ దేవసేన సమేత సంతాన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణ మండపం వద్ద వాసవి క్లబ్ ఎస్.ఎస్.ఎస్. విజయం సంఘ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. ర్యాలీ గ్రామంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీజీ విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం పాటుపడిన విధానాలను కొనియాడారు. ఆయా కార్యక్రమాలలో కళాశాల ప్రిన్సిపాల్ బి.వి.ఆర్.పసలపూడి కుమార్, వెచ్చా నాగ వెంకట సుబ్రహ్మణ్యం, ఉప్పలపాటి సతీష్, పోలసానిపల్లి లక్ష్మీ శ్రీనివాస్, పేరూరి నాగేశ్వరరావు, వెచ్చా గోపాల్ కృష్ణ, పులవర్తి సూర్యనారాయణ, శ్రీకాకోళపు వెంకటరమణ, యలమర్తి శ్రీనివాస్, చిట్టూరి రామారావు, అద్దేపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# 10 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్ట్

**- రిమాండ్‌కు తరలింపు : ఎస్సై రాజవొమ్మంగి**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** గ్రామంలో హాస్పిటల్ రోడ్డులో కర్రి సత్యనారాయణ (45 సం.) తన నివాసం వద్ద సారాయి దుకాణం పెట్టి అమ్ముతున్నాడనే సమాచారం రావడంతో మధ్యవర్తులైన వి ఆర్ వో, వి ఆర్ ఏలను తీసుకొని రైడ్ చేయగా కర్రి సత్యనారాయణ 10లీటర్ల సారాయితో పట్టుపడ్డాడని ఎస్సై శివకుమార్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి ముద్దాయి సత్యనారాయణను రిమాండ్‌కి తరలించి నట్లు ఎస్సై తెలిపారు.

# కుష్టు వ్యాధి ప్రాణాంతకం కాదు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కుష్టు వ్యాధి ప్రాణాం తకం కాదని, సోకినవారిపట్ల వివక్షత చూపకుండా మసులుకోవాలని వైద్యాధి ,కారులు హైమశ్రీ, సౌమ్యలు అన్నారు. శుక్రవారం కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుష్టి వ్యాధిగ్రస్తులు పట్ల గాంధీ కుష్టి వ్యాధిగ్రస్తులతో మమేకమై వారికి సేవలు అందించేవారని అన్నారు. ఈ వ్యాధి చాలా వరకు తగ్గుముఖం పట్టిందన్నారు. ఇందుకోసం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతు ందన్నారు. అలాగే కొన్ని స్వచ్ఛంద సంస్థలు వారికి కావలసిన పాదరక్షలు, ఇతర సామాగ్రి ఉచితంగా అందిస్తున్నట్లు చెప్పారు. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ అరుణ్ కుమారి, హెల్త్ అసిస్టెంట్ మూర్తి, ఏఎన్ఎం దివ్య, జ్యోష్ణ, దేవి, స్వాతి, ఆశాలు మనోజ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ఒక రోజు ముందుగానే 2026 ఫిబ్రవరి నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

- లబ్ధిదారులకు ఈ నెల 31న ఇంటి వద్దే పింఛను సొమ్ము
- జిల్లాలో 2.69 లక్షల మందికి రూ.117.03 కోట్ల పింఛను సొమ్ము పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు
- జిల్లాలో 2026, ఫిబ్రవరి నెలలో కొత్తగా 423 స్పోజ్ పింఛన్లు మంజూరు
- తొలిరోజే నూరు శాతం పింఛన్ల పంపిణీకి అధికారులు కృషి చేయాలి
- జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్



కాకినాడ, మేజర్ న్యూస్ : 2026 ఫిబ్రవరి నెల ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి కార్యక్రమాన్ని ఒకరోజు ముందుగానే జనవరి 31న నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాకినాడ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అపూర్వ భరత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సామాజిక భద్రత కింద జిల్లాలో ఎన్టీఆర్ భరోసా 2026 ఫిబ్రవరి నెల 1వ తేదీ ఆదివారం కారణంగా అవ్వ తాతలకు, దివ్యాంగులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఇతర పింఛనుదారులకు ఒకరోజు ముందుగానే జనవరి 31న సొమ్ము పంపిణీ చేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో 2026 ఫిబ్రవరి నెలకు సంబంధించి కాకినాడ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 2,69,762 మందికి రూ.117.03 కోట్లు పంపిణీకి సర్వం సిద్ధం చేశామన్నారు.

ఇందుకు క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసామన్నారు. అదేవిధంగా జిల్లాలో 2026, ఫిబ్రవరిలో నెలలో కొత్తగా 423 స్పోజ్ పింఛన్లు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు శనివారం ఉదయం 6.30 గంటల నుంచే సచివాలయం సిబ్బంది పింఛనుదారులకు తమ ఇంటి వద్దనే సొమ్ము అందజేయడం జరుగుతుందన్నారు. తొలి రోజే నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేసేలా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జిల్లాలో మండలాల వారీగా పింఛను దారులు వివరాలు..

-గండేపల్లి మండలం 8,316 పింఛనుదారులకు రూ. 3.64 కోట్లు,
-గొల్లప్రోలు మండలం 7,573 ఫింఛనుదారులకు రూ.3.29 కోట్లు,
-గొల్లప్రోలు అర్బన్ 2,832 ఫింఛనుదారులకు రూ.1.22 కోట్లు,
-జగ్గంపేట మండలం 11,898 పింఛనుదారులకు రూ.5.29 కోట్లు,
-కాజులూరు మండలం 9,784 పింఛనుదారులకు రూ. 4.21 కోట్లు,
-కాకినాడ రూరల్ 18,114 పింఛనుదారులకు రూ. 7.79 కోట్లు,
-కాకినాడ అర్బన్ 29,152 పింఛనుదారులకు రూ. 12.64 కోట్లు,
-కరప మండలం 11,165 పింఛనుదారులకు రూ. 4.83 కోట్లు,
-కిర్లంపూడి మండలం 10,966 ఫింఛనుదారులకు రూ. 4.89 కోట్లు,
-కోటనందూరు 7,620 పింఛనుదారులకు రూ. 3.30 కోట్లు,
-కొత్తపల్లి 12,368 పింఛనుదారులకు రూ. 5.20 కోట్లు,
-పెదపూడి మండలం 10296 పింఛనుదారులకు రూ. 4.38 కోట్లు,
-పెద్దాపురం 11,461 పింఛనుదారులకు రూ.4.92 కోట్లు,
-పెద్దాపురం అర్బన్ 5,981 పింఛనుదారులకు రూ .2.60 కోట్లు,
-పిఠాపురం 10,909 పింఛనుదారులకు రూ. 4.64 కోట్లు,
-పిఠాపురం అర్బన్ 5,578 ఫింఛనుదారులకు రూ. 2.41 కోట్లు,
-ప్రత్తిపాడు 11,406 పింఛనుదారులకు రూ. 5.03 కోట్లు,
-రౌతులపూడి 7,857 పింఛనుదారులకు రూ.3.43 కోట్లు,
-సామర్లకోట మండలం 11,510 పింఛనుదారులకు రూ.4.92 కోట్లు,
-సామర్లకోట అర్బన్ 6,217 పింఛనుదారులకు రూ.2.69 కోట్లు,
-శంఖవరం 7,466 పింఛనుదారులకు రూ.3.22 కోట్లు,
-తాళ్ళరేవు 11,353 పింఛనుదారులకు రూ.4.92 కోట్లు,
-తొండంగి మండలం 12,316 ఫింఛనుదారులకు రూ.5.44 కోట్లు,
-తుని మండలం 12,128 పింఛను దారులకు రూ. 5.30 కోట్లు,
-తుని అర్బన్ 5,261 పింఛనుదారులకు రూ.2.33 కోట్లు,
-ఏలేశ్వరం మండలం 6,586 పింఛనుదారులకు రూ.2.92 కోట్లు,
-ఏలేశ్వరం అర్బన్ 3,648 పింఛనుదారులకు రూ.1.59 కోట్లు

జిల్లావ్యాప్తంగా 2,69,762 పింఛనుదారులకు రూ.117.03 కోట్లు, జనవరి 31వ తేదీన పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ అపూర్వ భరత్ వివరించారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ సకాలంలో పంపిణీ పూర్తి చేసేలా అధికారులు కింది స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుని పింఛన్ల పంపిణీ విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# మహాత్మా గాంధీ 'ఉపాధి' పథకం పేరునే కొనసాగించాలి



రంపచోడవరం, మేజర్ న్యూస్ : మహాత్మా గాంధీ ఉపాధి పథకం పేరునే కొనసాగించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జుత్తుక కుమార్ డిమాండ్ చేసారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చి జి రామ్ జి పథకం కింద మార్పు చేయడం పథకాన్ని నిర్వీర్యం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్ర అని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉమ్మడి అల్లూరి సీతారామరాజు జిల్లా సహాయ కార్యదర్శి జుత్తుక కుమార్ ఆరోపించారు. శుక్రవారం స్థానిక సిరిగిందలపాడు ప్రాంతంలో ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కార్మికుల వద్దకు వెళ్లి కుమార్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్నామని, దాన్ని నిర్వీర్యం చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం పేర్లు మార్చి నిధుల్లో వాటాలు తగ్గిస్తున్నదన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉపాధి హామీ పథకం ప్రజలకు చాలా ఆసరాగా ఉందని, ఈ పథకం వలన వలస కూలీలు తగ్గారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ప్రతీ గ్రామంలో ఉపాధి హామీ కార్మికుల వద్దకు వెళ్లి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరునే కొనసాగించేలా ప్రచారం చేస్తామని ఆయన తెలిపారు. మహాత్మా గాంధీ చరిత్ర కలిగిన వారు అని, అలాంటి వారి పేరు మార్పు చేయడం చాలా బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గోము దుర్గాదేవి, వెంకట్రావు, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయు ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం



రావులపాలెం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సంబంధించిన పిఎఫ్, సరెండర్ లీవ్, ఫైనల్ పేమెంట్స్ తదితర న్యాయమైన బాకీలను సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచడం తీవ్ర అన్యాయమని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఉపాధ్యాయవాణి ప్రధాన సంపాదకులు కె.వి.శేఖర్ ఆందోళన వ్యక్తం చేసారు. దశల వారి పోరాటంలో భాగంగా ఎస్‌టియు ఆధ్వర్యంలో శుక్రవారం రావులపాలెం తాసిల్దార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పన్నులు చెల్లించినప్పటికీ తమ స్వంత నిధులు ఖాతాల్లో జమ కాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని సంఘం పేర్కొంది. అలాగే పెండింగ్ బాకీలను తక్షణమే విడుదల చేయడమే కాకుండా, ప్రధాన డిమాండ్లు అయిన పీఆర్‌సీ కమిటీ తక్షణమే ఏర్పాటు చేయాలి, ఇంటెరిమ్ రిలీఫ్ (ఐఆర్) 30% ప్రకటించాలని, సిపిఎస్ ను పూర్తిగా రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని, ఎన్నికల సమయంలో ప్రభుత్వమే ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలని, వాటి అమలులో జాప్యం కొనసాగితే మా పోరాటం మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్టీయు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు అడపా శ్రీనివాస్, పేచ్చెటి శ్రీనివాస్, జిల్లా నాయకులు జి.నాగేశ్వరరావు, కె.కింగ్, సి.హెచ్.నాగేశ్వరరావు, వీరరాఘవరెడ్డి, కృష్ణారావు, సుబ్బారావు, ఎ.ఉమాకాంతం, అంజలి, ఇందిరా ప్రియదర్శిని, షేక్ ఉన్నిసా బేగమ్, కె.శ్రీరామ్, ఇమ్మనేయులు, రమేష్, రామచంద్రయ్య, నారాయణ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెంచుతూ తీసుకున్న నిర్ణయం వెనక్కు తీసుకోవాలి

- అసోసియేషన్ నాయకులు మట్టపర్తి రాము

అమలాపురం, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా భూముల విలువలు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త సర్క్యులర్ మెమో విడుదల చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని దస్తావేజు లేఖరుల అసోసియేషన్ నాయకుడు మట్టపర్తి రాము డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వ నిర్ణయం వల్ల ముఖ్యంగా అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని సామాన్య ప్రజలు తీవ్రంగా నష్టపోనున్నారన్నారు. ఈ సర్క్యులర్ ద్వారా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ విలువను అర్బన్ ఏరియాల్లో పెంచాలన్న ప్రాంతంకు ప్రభుత్వం అముడా ఏర్పాటు చేసిందని, దీంతో కోనసీమ పరిధి అంతా కూడా కొత్త మార్కెట్ పరిధిలోకి రావడం జరిగిందన్నారు. సంవత్సరానికి ఒకసారి మున్సిపాల్టీల్లోనూ, రెండేళ్ల కు ఒకసారి గ్రామ పంచాయతీల పరిధిలోనూ పెంచడం జరుగుతుంది. కానీ ఈసారి కోనసీమలో అముడా వల్ల మున్సిపాల్టీలోనే కాకుండా అముడా పరిధిలోని దాదాపు అన్ని గ్రామ పంచాయతీల పరిధిలోనూ ప్రజలపై ఈ భారం పడనుందన్నారు. దీని వల్ల ఒక సెంటు స్థలానికి సుమారు రూ.5 వేలు నుంచి రూ.10 వేలు వరకు ఇళ్ల స్థలాలకు పెరుగుతంటే అదే వ్యవసాయ భూములకు మాత్రం రూ.10 వేలు నుంచి రూ.40 వేలు వరకు భారం పెరిగే అవకాశం ఉందన్నారు. అదే అర్బన్ ప్రాంతాల్లో ఒక సెంటు స్థలానికి రూ.20 వేలు నుంచి రూ.40 వేలు వరకు భారం పడే పరిస్థితి నెలకొందన్నారు. అదే నివాస స్థలాలకు సంబంధించి రూ.50 వేలు నుంచి రూ.లక్ష వరకు ప్రజలపై భారం పడే పరిస్థితి ఉందని తెలిపారు. ప్రస్తుతం రియల్ ఎస్టేట్, ప్రజల్లో కొనుగోల శక్తి దారుణంగా పడిపోయిందని, ఇటువంటి పరిస్థితుల్లో ఇలా రేట్లు పెంచడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. కేవలం భూముల రేట్లు, భూముల దస్తావేజుల రేట్లు పెరగడంతోపాటు నిర్మాణాలకు సంబంధించి ప్లాన్ అప్రూవల్స్ తీసుకోవాలన్నా, ఇంటి పన్నులు




చెల్లించాలన్నా ఈ కొత్త రేట్లను పరిగణనలోకి తీసుకుంటారన్నారు. భూముల రిజిస్ట్రేషన్ రేట్లతోపాటు పన్నుల పెరగడం, ట్యాక్సులు పెరగడంతో భారం పెరుగుతుందని, అయితే క్షేత్రస్థాయిలో సరైన పూర్తిస్థాయి సమాచారం తీసుకోకవడం వల్లనే ఈ సర్క్యులర్ జారీ చేయడం జరిగిందని అనుకుంటున్నామని రాము అన్నారు. అయితే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వాయిదా వేయడం మంచిదన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ ప్రభావం కనిపిస్తుందన్నారు. ప్రజల ఆదాయ వ్యయాల్లో చాలా మార్పులు వచ్చాయని, లక్షల రూపాయల భారం పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. కొనుగోలు చేసినదానికంటే ప్రభుత్వ వాల్యూ ఎక్కువగా మారిందని, ఈ నిర్ణయాన్ని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. అభిప్రాయాల విషయంలో కూడా కేవలం రెండు రోజుల వ్యవధి ఇచ్చారని, పైగా ఆన్‌లైన్‌లో పెట్టడం వల్ల ఎక్కడ తమ అభిప్రాయం ఎలా చెప్పాలో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. అందుకేఈ నిర్ణయాన్ని వాయిదా వేయాలని రాము కోరారు.

# 'అపార్' క్రెడిట్ సీడింగ్‌పై రాష్ట్రస్థాయి వర్క్‌షాపు






కాకినాడ, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్య మండలి (ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్) మరియు నేషనల్ అకాడెమిక్ డిపాజిటరీ (ఎన్ఏడీ) సంయుక్త ఆధ్వర్యంలో అపార్ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడెమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) క్రెడిట్ సీడింగ్‌పై ఒకరోజు రాష్ట్రస్థాయి వర్క్‌షాపును 30-01-2026న జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జెఎన్‌టియుకె)లో ఘనంగా నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు వేదికగా జెఎన్‌టియుకె ఈఈఈ విభాగం సెమినార్ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా జేఎన్‌టీయూకే వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సి.ఎస్.ఆర్.కే. ప్రసాద్ హాజరై మాట్లాడుతూ, 'అపార్' క్రెడిట్ సీడింగ్ విధానం ద్వారా విద్యార్థుల అకాడమిక్ వివరాలు ఒకే డిజిటల్ వేదికపై సమగ్రంగా భద్రపరచబడతాయని తెలిపారు. ఇది విద్యార్థుల ఉన్నత విద్య ప్రయాణంలో పారదర్శకతను పెంచడమే కాకుండా, దేశవ్యాప్తంగా విద్యా సంస్థల మధ్య క్రెడిట్ బదిలీని సులభతరం చేస్తుందని పేర్కొన్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) లక్ష్యాల సాధనలో 'అపార్' వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ వర్క్‌షాప్‌కు రిసోర్స్ పర్సన్‌గా డిజిటల్ ఇండియా కార్పొరేషన్ ప్రాంతీయ సమన్వయకర్త రవి పాండే పాల్గొని, 'అపార్' క్రెడిట్ సీడింగ్ యొక్క సాంకేతిక అంశాలు, అమలు విధానం, భద్రతా ప్రమాణాలు మరియు ప్రయోజనాలపై సమగ్ర వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'అపార్' వ్యవస్థ ద్వారా విద్యార్థుల అకాడమిక్ క్రెడిట్లు జీవితాంతం డిజిటల్ రూపంలో సురక్షితంగా నిల్వ ఉంటాయని, తద్వారా విద్యార్థుల విద్యా ప్రయాణం మరింత సులభం మరియు నమ్మదగినదిగా మారుతుందని తెలిపారు. ఉన్నత విద్యా సంస్థలు ఈ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ఆయన సూచించారు. ఈ వర్క్‌షాప్‌లో జేఎన్‌టీయూకే డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ ప్రొఫెసర్ జి.పద్మజా రాణి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎం.నాగేశ్వరరావు, అలాగే 'అపార్' & 'సమర్థ్' రాష్ట్ర నోడల్ అధికారి డా.పి.అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఉమ్మడి తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో ఉన్న వివిధ విశ్వవిద్యాలయాలు, స్వయంప్రతిపత్తి కలిగిన ఇంజినీరింగ్ మరియు డిగ్రీ కళాశాలల ప్రతినిధులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొని, 'అపార్' క్రెడిట్ సీడింగ్ అమలుపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఉన్నత విద్యా రంగంలో డిజిటలైజేషన్‌ను బలోపేతం చేయడంలో ఒక కీలక అడుగుగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

# ఘనంగా జాంపేట కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 16వ వార్షికోత్సవం



ధవళేశ్వరం, మేజర్ న్యూస్ : స్థానిక ఉడతావారి వీధిలో ఉన్న జాంపేట కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 16వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. డిపాజిట్ దారుల సంక్షేమం లక్ష్యంగా బ్యాంకు పనిచేస్తోంది అని.. ఇంతవరకు ధవళేశ్వరం శాఖ ద్వారా సుమారు 49 కోట్లు డిపాజిట్లు,41 కోట్లు రుణాలతో మొత్తం 90 కోట్లు వ్యాపారాన్ని సాధించడం చాలా సంతోషం అని చైర్మన్ బొమ్మన జయకుమార్ తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి ఈ బ్రాంచ్ ద్వారా 100 కోట్లు వ్యాపారాన్ని అధిగమించాలని దానికి మీ అందరి సహకారం అందించాలని కోరారు. 1926 వ సంవత్సరంలో ఈ బ్యాంక్ ప్రారంభించబడి అందరి ఖాతాదారుల ప్రోత్సాహంతో సహకార విలువలు పాటిస్తూ 2026 సంవత్సరంలో శత వసంతాల వేడుకలు ఘనంగా జరుపుకొంటున్నామన్నారు. ఇంతవరకూ 845 కోట్ల వ్యాపారంతో ముందుకు సాగుతూ 13 శాఖలతో మన బ్యాంక్ దినదినాభివృద్ధి చెందుతోందని చెప్పారు.

బ్యాంక్ సభ్యులందరికీ 12 శాతం డివిడెంట్ ప్రకటిస్తున్నది అన్నారు. ఈ బ్రాంచ్ పురోభివృద్ధికి సహకరిస్తున్న ఖాతాదారులందరికీ ధన్యవాదములు తెలిపారు. గోల్డ్ లోన్ ద్వారా గ్రాముకు 9200 రుణం ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని సిఈఓ విజయప్రతాప్ చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విజయశేఖర్ మరియు డైరెక్టర్స్ ,బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కి విచ్చేసిన ఖాతాదారుల అందరికీ మేనేజర్ దేవి హారిక ధన్యవాదాలు తెలిపారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాల ఫిషరీస్ విభాగంలో మత్స్య సంపద అభివృద్ధిపై సదస్సు



**- ప్లాంక్టన్ నమూనాల సేకరణ విధానంపై ప్రసంగించిన శాస్త్రవేత్త డాక్టర్ డి. వి. సుబ్బారావు**

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల (స్వయం ప్రతిపత్తి) ఫిషరీస్, ఆక్వా కల్చర్ విభాగము ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫైటోప్లాంక్టన్‌ల అధ్యయనం మరియు వాటి పర్యావరణం" అనే అంశంపై సదస్సు నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల, మత్స్య మరియు ఆక్వాకల్చర్ విభాగానికి చెందిన బీఎస్సీ ఫిషరీస్ విద్యార్థులకు "ఫైటోప్లాంక్టన్‌ల అధ్యయనం మరియు వాటి పర్యావరణం" అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఫ్లోరిడా, అమెరికాకు చెందిన ఎమిరెటస్ శాస్త్రవేత్త డాక్టర్ డి.వి.సుబ్బారావు మాట్లాడుతూ ఫైటోప్లాంక్టన్‌ల ఆర్థిక ప్రాధాన్యత, మత్స్య సంపద అభివృద్ధిలో వాటి కీలక పాత్ర, ఆక్వాకల్చర్ ఉత్పాదకత పెంపులో వాటి ఉపయోగాన్ని వివరించారు. అలాగే ఫైటోప్లాంక్టన్‌ల ద్వారా లభించే ఆరోగ్య ప్రయోజనాలు, వాటిలోని పోషక గుణాలు మరియు మానవ ఆరోగ్యానికి కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు. అలాగే ప్లాంక్టన్ నమూనాల సేకరణ విధానం, ప్లాంక్టన్ నెట్ ద్వారా నమూనాలు సేకరించడం, ప్రయోగశాలలో పరిశీలన విధానం మరియు ఫైటోప్లాంక్టన్‌ల నుంచి లాభదాయక బయోయాక్టివ్ సమ్మేళనాల సారం మరియు వాటి పరిశ్రమల వినియోగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి. రామ్మోహన్ రావు పాల్గొని ఈ సదస్సు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమైన మరియు మంచి కార్యక్రమం అని ప్రశంసించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ కె. నరసింహ మూర్తి సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులకు పరిశోధన దృక్పథం మరియు ఆధునిక శాస్త్రీయ అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకులు డాక్టర్ డి. వి. సుబ్బారావుకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఫిషరీస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు.

## జాతి పిత మహాత్మాగాంధీకీ నివాళులు

**- ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని ప్రతిజ్ఞ - సీపీఎం**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** జాతి పిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సీపీఎం పట్టణ కమిటీ నివాళులు అర్పించింది. ఈ సందర్భంగా రైల్వే గేట్ వద్ద వున్న గాంధీ విగ్రహానికి సీపీఎం నాయకులు పూల మాల వేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కరణం ప్రసాదరావు మాట్లాడుతూ మహాత్మాగాంధీ ని ఆర్ ఎస్ ఎస్ వ్యక్తి గాడ్సే హత్య చేసిన రోజు ఈరోజే నని అదే సంస్థకు చెందిన బిజెపి పార్టీ ఈరోజు అధికారంలో ఉండి ఉపాధి హామీ చట్టానికి గాంధీ పేరు కూడా సహించలేకపోయిందని అందుకే పేరు మార్చి చట్టం హోదా తొలగించి పథకం గా మార్చి భవిష్యత్తులో రద్దు చేసే ఆలోచనలో ఉందని చెప్పారు 2005 గాంధీ పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో 100 రోజులు పని కల్పించాలని కమ్యూనిస్టుల మద్దతుతో వున్నా యుపిఏ ప్రభుత్వం చట్టం చేసిందని చెప్పారు. ప్రజానీకం 200 రోజులు పని కల్పించాలని అడుగుతుంటే వున్నా చట్టాన్ని తొలగించి వికసిత్ భారత్ జి రామ్ జి పేరుతో పథకం గా మార్చివేశారని భవిష్యత్తులో పూర్తిగా ఎత్తేయడానికి రూపాకల్పన చేశారని చెప్పారు 2005 చట్టాన్ని యదావిధిగా కొనసాగించాలని 200 రోజులు పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ నాయకులు బాలం శ్రీనివాస్, శాఖ కార్యదర్శి కరణం గోవిందరాజు, బాలం సత్తిబాబు, యువరాజు, బాలం హరిబాబు, కరణం ఏడుకొండలు, తుంపాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సామర్లకోటలో ఘోర ప్రమాదం



**- యువకుడు మృతి**

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట రింగ్ రోడ్ సెంటర్ వద్ద గురువారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. స్థానిక రింగ్ రోడ్ సెంటర్ వద్ద డ్రైనేజీలో పడటంతో తీవ్ర గాయాలకు గురికాగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం కాకినాడలోని ఒక కార్పొరేట్ ఆసుపత్రికి తరలించగా సదరు యువకుడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక 13వార్డ్ బలుసుల పేటకు చెందిన పోతుల ఆకాష్(21) ప్రమాదానికి గురి కావడంతో ఆ ప్రాంతం శోకసముద్రంగా మారింది. ప్రమాద ఘటనపై పూర్తి వివరాలు తెలియవలసి ఉంది. పోలీసులు దర్యాప్తు చేపట్టారు

## పశు ఆరోగ్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పశు సంవర్ధక శాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వహిస్తున్న పశు ఆరోగ్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని, పశు సంవర్ధక శాఖ ప్రత్యేకాధికారి డా.రామ్ ప్రసాద్ తెలిపారు. పెద్దాపురం మండలం తిరుపతి గ్రామంలో శుక్రవారం దివిలి వెటర్నరీ డాక్టర్ మస్తాన్ బీ ఆధ్వర్యంలో ఎడిఎ పి.ఎస్.వి.ఎస్. రామస్వామి అధ్యక్షతన పశు ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేకాధికారి డా.రామ్ ప్రసాద్, పశు సంవర్ధక శాఖ జెడి డా.కృష్ణమూర్తి, డిడిలు డా.కాంతారావు, డా.అంబేద్కర్‌లు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు పశు ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిబిరంలో 150 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డా.ప్రసాద్, డా.రాకేష్, డా.కాత్యాయని, పాడి రైతులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జీవ వైవిధ్యంపై అంతర్జాతీయ సదస్సు




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు జీవ వైవిధ్యంపై అంతర్జాతీయ సదస్సు వృక్ష శాస్త్ర మరియు జంతు శాస్త్ర ఆద్వర్యంలో ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ (పిఎం ఉషా) ఆర్దిక సహాయంతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్య క్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత అధ్యక్షత వహించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు జీవ వైవిధ్య పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన పెంపొందించేందుకు జీవ వైవిధ్యంపై అంతర్జాతీయ సదస్సు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో దేశ విదేశాల నుంచి శాస్త్రవేత్తలు, పరిశోధకులు, పర్యావరణ నిపుణులు, విధాన రూపకర్తలు అలాగే విద్యావేత్తలు పాల్గొన్నారన్నారు. సదస్సులో జీవ వైవిధ్యం ఎదుర్కొంటున్న సవాళ్లు, వాతావరణ మార్పుల ప్రభావం, అడవులు--వన్యప్రాణుల సంరక్షణ, జీవ వనరుల సుస్థిర వినియోగం వంటి అంశాలపై లోతైన చర్చలు జరిగాయన్నారు. భవిష్యత్ తరాల కోసం ప్రకృతి సంపదను కాపాడుకోవాల్సిన అవసరాన్ని వక్తలు ప్రత్యేకంగా ప్రస్తావించారని తెలియజేశారు. ఏలేశ్వరం వంటి ప్రాంతంలో అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేయడం, సదస్సుకు మంచి స్పందన వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని తమ మనోభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఆచార్య విక్టర్ బాబు, ఉపకులపతి , ప్రిన్ కాన్సర్న విశ్వవిద్యాలయం, లిమా, పెరు దక్షిణ అమెరికా ముఖ్య అతిది గా పాల్గొని ప్రసంగిస్తూ జీవ వైవిధ్య పరిరక్షణతోనే భవిష్యత్ తరాల భద్రత అని జీవ వైవిధ్యం అనేది ప్రకృతి మనకు అందించిన అమూల్యమైన వరం. భూమిపై జీవన సౌందర్యం, మానవ మనుగడ, పర్యావరణ సమతుల్యత అన్నీ జీవ వైవిధ్యంతోనే అనుబంధమై ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో జీవ వైవిధ్యంపై అంతర్జాతీయ సదస్సు నిర్వహించడం ఎంతో అభినందనీయమైన విషయమన్నారు. నేడు వాతావరణ మార్పులు, అడవుల నరుకుడు, కాలుష్యం వంటి కారణాల వల్ల అనేక జీవ జాతులు అంతరించిపోతున్న ప్రమాదకర స్థితిలో ఉన్నాయని, ఇది మనందరికీ హెచ్చరికగా భావించాలన్నారు. జీవ వనరులను విచక్షణ లేకుండా వినియోగిస్తే భవిష్యత్ తరాలకు తీవ్రమైన పరిణామాలు ఎదురవుతాయని,ఈ సదస్సు ద్వారా శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విధాన రూపకర్తలు, విద్యార్థులు ఒకే వేదికపైకి వచ్చి ఆలోచనలు పంచుకోవడం ఎంతో అవసరంగా ఆయన అభిప్రాయపడ్డారు. పరిశోధన ఫలితాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, విధానాల రూపకల్పనలోనూ ఆచరణలోకి రావాలని కోరారు . ప్రతి పౌరుడు జీవ వైవిధ్య పరిరక్షణలో భాగస్వామిగా మారాలని. ప్రకృతిని కాపాడుకోవడం అనేది మన బాధ్యత మాత్రమే కాదు, మన ధర్మం గా బాధ్యత తీసుకోవాలన్నారు.

# హిట్ అండ్ రన్ కేసుల్లో బాధితులకు సత్వర పరిహారం అందించాలి



**- ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** హిట్ అండ్ రన్ యాక్సిడెంట్ కేసుల్లో బాధితులకు పరిహారం అందించే విషయంలో గౌరవ సుప్రీం కోర్టు జారీ చేసిన ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత స్పష్టం చేశారు. శుక్రవారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఆవరణలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత హాజరై అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అధ్యక్షతన ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన రెవెన్యూ మరియు పోలీసు అధికారులు సభ్యులుగా జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటయ్యిందని తెలిపారు. "మోటారు వాహనాల చట్టం, 1988" మరియు "హిట్ అండ్ రన్ మోటార్ యాక్సిడెంట్స్ స్కీమ్, 2022" నిబంధనల ప్రకారం బాధితులకు పరిహారం అందించేందుకు కమిటీలోని ప్రతి సభ్యుడు సమన్వయంతో పనిచేయాలని ఆమె కోరారు. అలాగే, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా మార్చి 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడదగ్గ క్రిమినల్, సివిల్, కుటుంబ వివాదాలు, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాద కేసులు, బ్యాంకు సంబంధిత కేసులు, ప్రీ-లిటిగేషన్ కేసులు తదితరాలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం ఉందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని రాజమహేంద్రవరం ఆర్‌డీఓ, అమలాపురం ఆర్‌డీఓ, కొత్తపేట ఆర్‌డీఓ, రామచంద్రపురం ఆర్‌డీఓ డి.,పెద్దాపురం ఆర్‌డీఓ, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, రాజమహేంద్రవరం ట్రాఫిక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశు రాజుపై జరిగిన దాడి కేసులో ముగ్గురు అరెస్ట్

**- రిమాండ్‌కి తరలింపు**

**- ఎస్సై శివకుమార్**




**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని ఈనెల 26న స్థానిక నేత వైసీపీ నేత దాట్ల వెంకటేశ్వరరాజుపై జరిగిన దాడి కేసులో ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు రాజవొమ్మంగి ఎస్సై శివకుమార్ తెలిపారు. 26 రాత్రి సుమారు 8:30 గంటలకు కింద్ర జంక్షన్ దగ్గరలో లబ్బర్తి వైపు వెళ్తున్న రోడ్డులో, రాజవొమ్మంగి నుండి లబ్బర్తి గ్రామానికి కారులో వెళ్తున్న దాట్ల వెంకటేష్ రాజు, ఎంపీపీ గోము వెంకట లక్ష్మి లపై గుర్తు తెలియని వ్యక్తులు చేసిన దాడిలో రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ రంపచోడవరం డి.ఎస్.పి జి.ఎస్ ప్రశాంత్ లు ఈ కేసును చాలా ప్రెస్టేజ్‌గా తీసుకొని, ఈకేసులో ముద్దాయిలను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని, దర్యాప్తు చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని రాజవొమ్మంగి సీఐ, ఎస్ఐ లకు ఆదేశాలు ఇవ్వగా, సీఐ గౌరీ శంకర్, ఎస్ఐ శివకుమార్, జడ్డంగి ఎస్సై చినబాబుల ఆధ్వర్యంలో మూడు టీములుగా వెళ్లి ముద్దాయిలు ఆచూకీ కోసం రాజమండ్రి, ఏలేశ్వరం, సీతానగరం ప్రాంతాలలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టి ఈనెల 29సాయంత్రం 4.00 గంటలకు 3గురు ముద్దాయిలు 1. అంబటి అఖిల్ బాబు, 2. కొమ్ముల జోహిరామ్స్, 3. చిడిపి వెంకటేష్ లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు., ఈ కేసులో ఇంకా కొంతమందిని గుర్తించి, అరెస్టు చేయాల్సి ఉందని, ఒకరు పరారీలో ఉన్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్ పరిధిలో టూరిస్టులుగా వచ్చిన వ్యక్తులు అసాంఘిక కార్యక్రమాలు చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరు కూడా బహిరంగ మద్యపానం చేయకూడదని, బహిరంగ మద్యపానం సేవిస్తే ఎవరిని కూడా ఉపేక్షించేది లేదని ఎస్ ఎస్ శివకుమార్ హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పై అధికారుల ఆదేశాల మేరకు ప్రతిరోజు పగలు రాత్రి సమయంలో కూడా పటిష్ట గస్తీ ఏర్పాటు చేసి ఇటువంటి లా అండ్ ఆర్డర్ సమస్యలు లేకుండా చూసుకుంటామని ఎస్ఐ శివకుమార్ తెలియజేశారు.

## పుష్కరాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

**- పుష్కర ఘాట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**- సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బండారు**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** రాబోయే గోదావరి పుష్కరాలకు ఘాట్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. శుక్రవారం వాడపాలెంలో హెడ్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శ్రీనివాస్, దేవాదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉదయ్ కుమార్, పలువురు అధికారులతో పుష్కరాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాలకు కోట్లాదిగా తరలివచ్చే భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ప్రముఖమైన దేవాలయాలు ఉన్న నియోజవర్గం కొత్తపేట అని కోనసీమ తిరుమల వాడపల్లి, మందపల్లి, పలివెల, ర్యాలి, వానపల్లి, చింతలూరు మొదలైన ఆలయాలు ఇక్కడ ఉండటంతో కోట్లాదిగా భక్తులు తరలి రానున్నారని అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. దేవాదాయ శాఖ నిధులతో దేవాలయాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని, అందుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. నూతనంగా నిర్మించాల్సిన ఘాట్లను గుర్తించి త్వరగా పనులు మొదలు పెట్టాలని సూచించారు. సిజిఎఫ్ ఫండ్స్, శ్రీవాణి ట్రస్ట్ ఫండ్స్ ద్వారా నిధులు సేకరించి అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

## మహాత్మా గాంధీజీ ఘన నివాళులు



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా రావులపాలెం ఆర్యవైశ్య సంఘ భవనం నందు గల బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ముందుగా సంఘ భవనములో గల వాసవీమాత విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. తదుపరి సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పూజ్య బాపూజీ ఆశయాలైన సత్యము, అహింస, మానవతా విలువల విశిష్టత, స్వదేశీ ఉద్యమం, గ్రామ స్వరాజ్యం, అంటరానితనము, మతసామరస్యము మొదలగు విషయాలపై వారి నిబద్ధత ప్రపంచానికి ఆదర్శమని, అందరూ వారి అడుగుజాడలలో నడవాలని వక్తలు కొనియాడినారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు కంచర్ల మాణిక్యాలరావు, పూర్వపు మండల అధ్యక్షులు యలమర్తి రాంబాబు, రావులపాలెం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మన్యం పర్వతవర్ధన్‌రావు, కార్యదర్శి మండవిల్లి నగేష్, కోశాధికారి మండవల్లి చిట్టిబాబు, ఉపాధ్యక్షులు సమయమంతుల చినబాబు, కంకటాల నాని, మన్యం భాను, సమయమంతుల హనుమంతరావు, పులవర్తి గోపాలకృష్ణమూర్తి, తుమ్మలపల్లి గోపాలకృష్ణమూర్తి, మోటమర్రి సూరిబాబు, కంకటాల హరినాథ్, సమయంతుల చైతన్య, యలమర్తి సత్యానందం, యలమర్తి శ్రీనివాస్, అత్యం నారాయణ, డాక్టర్ కె.నానాజీ, బోడా బాబు, మన్యం సూరిబాబు, చింతలపూడి రామభద్రరావు, కంచర్ల రాజకుమార్, పచ్చిపులుసు నారాయణమూర్తి, పులవర్తి రాజేంద్ర, యలమర్తి కృష్ణ, టెలిఫోన్స్ నాగేశ్వరరావు, మండవల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సేవల్లో ప్రజల సంతృప్తి పెంపుపై ప్రత్యేక దృష్టి




-ఆర్‌వోఆర్, మ్యుటేషన్, రీ సర్వేలను కాలపరిమితిలో పూర్తి చేయాలి
-ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ దృశ్య మాధ్యమ సమావేశ మందిరం నుంచి ఆర్‌వోఆర్, రీ సర్వే, పీజీఆర్ఎస్, ప్రజల సంతృప్తి స్థాయి తదితర అంశాలపై ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై. మేఘా స్వరూప్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ, ప్రజల సంతృప్తిని అత్యంత ప్రాధాన్యంగా రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో రెవెన్యూ సంబంధిత అంశాలలో దరఖాస్తుదారులకు సహేతుకమైన, సమయోచిత పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. ముఖ్యంగా మ్యుటేషన్‌కు సంబంధించిన దరఖాస్తు లను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం కాలపరిమితిలోనే పరిష్కరించాలని ఆదేశించారు.
ఆర్‌వోఆర్ పబ్లిక్ పర్సెప్షన్ సమరీ ప్రకారం మొత్తం 62.2 శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇందులో రెవెన్యూ సేవలకు సంబంధించి 63.6 శాతం మందికి నోటీసులు అందగా, 73.3 శాతం మందికి విచారణ చేపట్టినట్లు, 86.1 శాతం మందిని డబ్బులు అడగలేదని, 56 శాతం మందికి కాపీలు అందించగా, 67.9 శాతం మందిని వీఆర్‌వో సంతకం కోరినట్లు వెల్లడైంది. అదే విధంగా రీ సర్వే విషయంలో ముందస్తు సమాచారం అందిందా అనే అంశంపై 60 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేయగా, క్షేత్రస్థాయి పరిశీలన జరిగిందా అనే అంశంపై 55.6 శాతం, సరిగ్గా జరిగిందా అనే అంశంపై 62.9 శాతం, మర్యాదపూర్వకంగా ప్రవర్తించారా అనే అంశంపై 50 శాతం మంది సంతృప్తి వ్యక్తం చేశారు. డబ్బులు వసూలు చేయలేదని 78.6 శాతం మంది పేర్కొన్నారు. మొత్తంగా పబ్లిక్ పర్సెప్షన్‌లో 62.9 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో సంబంధిత అధికారులు వ్యక్తిగత బాధ్యత వహించాలని సూచించారు. ఏదైనా రికార్డు ఇతర కార్యాలయం నుంచి తెప్పించుకోవాల్సి వస్తే అది ప్రజల బాధ్యత కాదని, అధికారులే చర్యలు తీసుకోవాలని అన్నారు. అసంబద్ధమైన ఎండార్స్‌మెంట్‌లు ఇస్తున్న ఘటనలు జరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆర్‌వోఆర్, మ్యుటేషన్, రీ సర్వే వంటి పౌర సేవల్లో జవాబుదారితనం, పారదర్శకత తప్పనిసరిగా ఉండాలని మేఘా స్వరూప్ ఆదేశించారు. పి జి ఆర్ ఎస్, ఎఫ్‌లైన్, ఆర్‌వోఆర్ రెవెన్యూ , రీ సర్వే తదితర సేవల్లో ముందుగా 80 శాతం లక్ష్యాన్ని సాధించి, తదుపరి 90 శాతం పర్ఫెక్షన్ కోసం అధికారులు కృషి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రీ సర్వే సహాయ సంచాలకులు బి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లాలో 10 మండలాల్లో రీ సర్వే జరుగుతున్నట్లు తెలిపారు. మొత్తం 10 వేల ఎకరాల్లో రీ సర్వే పనులు చేపట్టామని, ప్రతి బృందం రోజుకు 25 ఎకరాలు రీ సర్వే చేయాలనే లక్ష్యంతో ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈ మేరకు తహసీల్దార్లకు తగిన సూచనలు ఇచ్చామని తెలిపారు. రీ సర్వే మార్గదర్శకాల ప్రకారం జాయింట్ ఎల్‌పీఎమ్‌లు పూర్తి చేయాలని, గ్రౌండ్ ట్రూతింగ్ మరియు అనుబంధ రీ సర్వే పనులను తహసీల్దార్లు పర్యవేక్షించాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామమూర్తి, కేఆర్ఆర్‌సీ--సీఎస్‌డీసీ కె. భాస్కర్‌రెడ్డి, ఏవో ఎండి అలీ, ఇతర కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్ముని త్యాగాలు మరువలేనివి



అడ్డతీగల, మేజర్ న్యూస్ : బ్రిటీష్ వారి రాక్షస పాలనలో బంధించబడిన భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో మహాత్మా గాంధీ చేసిన త్యాగాలు మరువలేనివని ఏజెన్సీ అడ్డతీగల లోని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిసిసి డెలిగేట్ దంగేటి సత్తిబాబు అన్నారు. శుక్రవారం స్థానిక గాంధీ సెంటర్ వద్ద మహాత్మా విగ్రహానికి ఆయన 78వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు . గాంధీ చూపిన అహింస మార్గం నేటికీ ఆచరణీయమని పేర్కొన్నారు. భారత దేశ రాజ్యాంగం ఎన్నో ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవడమే కాకుండా గాంధీ సాగించిన అహింసాయత పోరాట మార్గం ఎన్నో దేశాలు తమ స్వాతంత్రంలో కూడా అనుసరించాయని పేర్కొన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి గాంధీ మహాత్ముని పేరు తొలగించడం భావ్యం కాదని వెంటనే దానిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సిఐ గౌరీ శంకర్



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని రాజవొమ్మంగి జడ్పీ హైస్కూల్లో సిఐ గౌరీ శంకర్, ఎస్సై శివకుమార్‌లు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఐటీ రంగం అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో మనీ అంతా ఆన్లైన్ ద్వారానే ట్రాన్సాక్షన్ అవుతుందని, ఈ విషయం గ్రహించిన సైబర్ నెరగాళ్లు అమాయకులకు ఏపీకే ఫైల్స్, క్యూఆర్ కోడ్, యాప్ లింక్స్, గిఫ్ట్ వోచర్స్ వంటి మోసపూరితమైన మెసేజ్లు పంపించి, తద్వారా డబ్బులు ఆన్లైన్ ద్వారా ట్రాన్స్ఫర్ చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని సీఐ, ఎస్సైలు అన్నారు. సైబర్ నేరాలను అరికట్టడానికి అప్రమత్తత, అవగాహన ఒక్కటే నివారణ మార్గం అన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల నుండి ఏపీకే ఫైల్స్, యాప్ లింక్స్, క్యూఆర్ కోడ్ వంటి వాటి విషయంలో జాగ్రత్తగా ఉండి డబ్బులను కాపాడుకోవాలని సూచించారు. సైబర్ నేరం జరిగి డబ్బులను పోగొట్టుకున్న బాధితులు వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి మీ వివరాలు వెంటనే తెలియజేసి ఫిర్యాదును రిజిస్టర్ చేసుకోవాలని అనంతరం దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, ఇలా ఫిర్యాదు చేయడం వలన మనీ వాళ్ళ అకౌంట్లోకి ట్రాన్స్ఫర్ అవ్వకుండా తిరిగి లబ్దిదారుని ఖాతాలోకి డబ్బులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై టి.శివకుమార్ మాట్లాడుతూ యువత గంజాయి వంటి డ్రగ్స్‌కి అలవాటు పడి వాళ్ళ భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని, తల్లిదండ్రుల కష్టాలను గుర్తించి విద్యార్థులు తమ జీవితాలను క్రమశిక్షణతో చక్కదిద్దుకోవాలని, డ్రగ్స్ విషయంలో ఎటువంటి సమాచారం ఉన్న 1972 టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి చెప్పాలని, లేదంటే దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు సమాచారాన్ని అందించాలని, సమాచారాన్ని అందించిన వారి వివరాలను పోలీసు వారు గోప్యంగా ఉంచి వారికి తగిన బహుమతి ఇస్తారని తెలిపారు. ఈ అవగాహన సమావేశంలో ప్రిన్సిపల్ మరియు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## భూసార పరీక్ష ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన



పిఠాపురం, మేజర్ న్యూస్ : పిఠాపురం బాదం మాధవరావు పాఠశాలలో ఏడు, ఎనిమిది, తొమ్మిది తరగతుల విద్యార్థినులకు భూసార పరీక్ష ఆవశ్యకత పై ఎస్ఎస్ హెచ్ పి 25వ 26 వ్యవసాయ శాఖ మరియు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఆవశ్యకత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మట్టి పరీక్షలు చేసే విధానం, నమూనా సేకరించే విధానం మొదలగునవి పిపిటి ద్వారా సామర్లకోట భూసార పరీక్ష కేంద్రం ఏవో పవిత్ర వివరించారు. 60 మంది పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. వ్యవసాయ అధికారి గంగాధర్ మాట్లాడుతూ భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వేసుకున్నట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు మూర్తి, రమ్య మరియు టీచర్లు పాల్గొన్నారు.

## సక్రమమైన ఓటర్ జాబితాల రూపకల్పన లక్ష్యంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం


-డిఆర్వో టి.సీతారామ మూర్తి



రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : సక్రమమైన, పారదర్శకమైన మరియు తప్పులేని ఓటర్ జాబితాల రూపకల్పన ప్రధాన లక్ష్యంగా శు క్రవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతా రామమూర్తి అధ్యక్షతన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, సీఈఓ ఆంధ్రప్రదేశ్ ఆదేశాల మేరకు రాజావఫ ఋఖ్రీ ×అఫివత్ఆజవ =వజఱంఱశీఅ (ూ×=) / ఎలక్టోరల్ మ్యాపింగ్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ జాబితాల సవరణ వంటి అంశాలపై రాజకీయ పార్టీల సహకారంతో సక్రమమైన ఓటర్ జాబితాలు సిద్ధం చేయడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యమని డీఆర్వో టి సీతారామ మూర్తి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం ఎన్నికల యంత్రాంగం బాధ్యత అని పేర్కొన్నారు. ఓటర్ జాబితాను 01-07-2025 నాటికి ఉన్న ప్రస్తుత ఓటర్ జాబితాతో పోల్చి మ్యాపింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో స్వీయ నమోదు విధానాన్ని అనుసరించి 40 సంవత్సరాలు పైబడిన వారు స్వయంగా నమోదు చేసుకునే అవకాశం ఉండగా, 40 సంవత్సరాల లోపు కుటుంబ సభ్యుల ఆధారంగా ఓటర్ల మ్యాపింగ్ విధానం ద్వారా చేర్చవచ్చని వివరించారు.

ప్రస్తుతం జిల్లాలో 53.80 శాతం ఓటర్లను ×=-2002తో విజయవంతంగా మ్యాపింగ్ చేసినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా జిల్లాలో ప్రస్తుతం ఉన్న 1581 పోలింగ్ కేంద్రాలకు అదనంగా 218 కొత్త పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించి మొత్తం 1799 కేంద్రాలకు సీఈఓ ఆమోదం లభించిందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆమోదం పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. యువ ఓటర్ల నమోదు, ఓటర్ జాబితాల సవరణ, అభ్యంతరాల పరిష్కారం, దీనాల నియామకం వంటి అంశాల్లో రాజకీయ పార్టీలు చురుకుగా సహకరించాలని కోరారు. సక్రమమైన ఓటర్ జాబితాల ద్వారానే ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు.ఈ సమావేశంలో టీడీపీ - మండల అధ్యక్షులు ఎం. శివ సత్య ప్రసాద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున జె.టి. రామారావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున టి. దేవదానం, జనసేన పార్టీ తరపున పి. రామారావు , బహుజన్ సమాజ్ పార్టీ - జిల్లా అధ్యక్షులు పి. విజయ కుమార్ కలెక్టరేట్ ఎన్నికల సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాతా శిశు మరణాలపై విచారణకు ఆదేశాలు








### – అధికారులకు హక్కులు కమీషన్ నోటీసులు

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** గిరిజన ప్రాంతాల్లో మాతా శిశు మరణాలపై జాతీయ షెడ్యూల్ తెగల, మానవ హక్కుల, మహిళా కమిషన్‌లు విచారణకు ఆదేశించాయి. ఈ మేరకు జిల్లా వైద్య అధికారికి, ఎస్పీ, ప్రభుత్వ కార్యదర్శి, కుటుంబ సంక్షేమ శాఖ అమరావతి వారికి నోటీసులు పంపించినట్టు ఏఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను శుక్రవారం తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో వైద్యశాఖ నిర్లక్ష్యంతోనే మాతా శిశు మరణాలు సంభవిస్తున్నాయని, ఈ మరణాలకు సంబంధించిన వైద్యులపై, అధికారుల నిర్లక్ష్యంపై ఉద్యమం ఆగదని ఆయన స్పష్టం చేసారు. రంపచోడవరం మండలం నరసాపురం గ్రామ గ్రామానికి చెందిన గిరిజన మహిళ కోటం బాపనమ్మ గత అక్టోబర్ 19న రంపచోడవరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రసవం కోసం చేరి, చికిత్స పొందుతూ ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా అక్టోబర్ 20వ తేదీ న రాజమండ్రి హాస్పిటల్‌లో మృతి చెందగా, తనకు జన్మించిన మగ బిడ్డ అక్టోబర్ 23వ తేదీన కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. అయితే ప్రసవం కోసం రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో ముందస్తు జాగ్రత్తగా పది రోజులు ముందే పరీక్షలు చేయించుకొని, బర్త్ వెయిటింగ్ హాల్‌లో ప్రసవం కోసం ఉన్నప్పటికీ, వైద్యులు బాపనమ్మ ను సరిగా చూసుకోలేదన్నారు. ప్రసవం తేదీ వచ్చిన తర్వాత వైద్యులు సరైన పరీక్షలు చేయకుండానే, తక్కువ రక్తం ఉండగానే పూర్తి నిర్లక్ష్యంతో ఆపరేషన్ చేయడం వలన, తీవ్ర రక్తస్రావానికి గురై గిరిజన గర్భిణీ ఆరోగ్యం పూర్తిగా క్షీణించడం జరిగిందన్నారు. పరిస్థితి అదుపు తప్పిందని గమనించిన రంపచోడవరం వైద్యులు తప్పించుకోవడం కోసం మెరుగైన వైద్యం పేరుతో రాజమండ్రి ఆస్పత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయిందని, తల్లి మరణించిన మూడు రోజులకే, బిడ్డ మరణించడంతో బాపనమ్మ భర్త  రాజన్నదొర వారి కుటుంబ సభ్యులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. దీనిపై స్థానిక ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి, జిల్లా కలెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్, వైద్య శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేకపోయిందని, రంపచోడవరం పోలీస్ స్టేషన్ లో తన భార్య బిడ్డలు మరణానికి కారుకులైన వైద్యులపై కేసు నమోదు చేయాలని రాజన్న దొర ఫిర్యాదు చేసినప్పటికీ, అటు ఉన్నతాధికారులు ఇటు పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని, దీనిపై బాధితులు తరుపున ఆదివాసి సంక్షేమ పరిషత్ ఐటీడీఏ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగింది. బాధితులను కూర్చోబెట్టి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ప్రాజెక్టు అధికారి ఇప్పటివరకు బాధ్యులైన వైద్యులపై, నిర్లక్ష్యం వహించిన అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకోక పోగా, బాధత కుటుంబాలకు ఎటువంటి న్యాయం చేయలేదని, దీనిపై తీవ్రంగా స్పందించిన ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్, జాతీయ మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, స్పందించిన మూడు జాతీయ కమిషన్ లు ప్రభుత్వ కార్యదర్శి కుటుంబ సంక్షేమ శాఖ అమరావతి వారికి, జిల్లా చీఫ్ మెడికల్ ఆఫీసర్ మరియు జిల్లా ఎస్పీకి సమగ్ర విచారణకు ఆదేశించడం జరిగిందన్నారు. గిరిజన మహిళ బాపనమ్మ, తనకు పుట్టిన బిడ్డ మృతికి కారుకులైన వైద్యులపై, నిర్లక్ష్యంగా వహించిన అధికారులకు శిక్ష పడేవరకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఉద్యమాన్ని ఆపబోదని, కమీషన్‌పై తమకు పూర్తి నమ్మకం ఉందని, అయినప్పటికీ ఇక్కడ న్యాయం జరగకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని ఆయన తెలియజేశారు.

# దివిలి కిట్స్‌లో కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ కోర్స్‌లలో శిక్షణ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, దివిలి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 27, 28, 29 తేదిలలో మూడు రోజుల పాటు ఐబిఎం డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ క్లౌడ్ కంప్యూటింగ్ అంశంపై ఎపిఎన్ఎస్‌డిసి ఎడ్యు నెట్ ఆధ్వర్యంలో శిక్షణా శిబిరం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్ధులనుద్దేశించి చైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్ధులు అన్ని రంగాలలో రాణించే విధంగా శిక్షణ పొందాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డా.గిరిధర్ మాట్లాడుతూ విద్యార్ధులకు ఎమర్జింగ్ కోర్స్‌లపై అవగాహన, శిక్షణ ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఓడిలు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిబిరంలో ఎం.అశ్విన్ కుమార్ ట్రైనర్‌గా 180 మంది విద్యార్ధులకు కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్, డేటా సైన్స్‌పై శిక్షణ ఇవ్వడం జరిగింది. చైర్మన్ శ్రీనివాసరావు విద్యార్ధులను ఈ సందర్భంగా అభినందించారు.

# ప్రజల ముంగిటకే మంత్రి సుభాష్



### 'ప్రజా దర్బార్'లో సమస్యల పరిష్కారానికి తక్షణ ఆదేశం!

**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సరికొత్త పాలనా ఒరవడిని కొనసాగిస్తున్నారు. శుక్రవారం రామచంద్రపురంలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' వేదికగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఆయన స్వయంగా అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ గోడును వివరిస్తున్నప్పుడు మంత్రి ఎంతో ఓర్పుతో విని, సమస్య తీవ్రతను బట్టి అక్కడికక్కడే సంబంధిత అధికారులను పిలిచి తక్షణ చర్యలు తీసుకోవాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు.ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రథమ బాధ్యత అని, ముఖ్యంగా కార్మికులు, పేదలు, సామాన్యుల సమస్యలు అధికారుల వద్ద ఎక్కడా పెండింగ్‌లో ఉండకూడదని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి అర్జీని నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపి బాధితులకు న్యాయం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలతో నేరుగా సంభాషించడం ద్వారానే క్షేత్రస్థాయి సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ 'ప్రజా దర్బార్' ద్వారా వచ్చిన ప్రతి ఒక్క విన్నపాన్ని క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంతో పాటు ఇతర నేతలు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన ఎస్టీ చైర్మన్



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి రంపచోడవరంలోని ఆయన నివాసంలో ప్రజలు నుండి వివిధ సమస్యలపై శుక్రవారం అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా వై. రామవరం మండలం వలస గ్రామం నుంచి వచ్చిన గ్రామస్తులు, గ్రామ పరిధిలోని వాటర్ ఫాల్ ప్రాంతంలో టూరిజం కారణంగా ఏర్పడుతున్న సమస్యలను చైర్మన్  దృష్టికి తీసుకువచ్చారు. టూరిస్టుల రాకతో గ్రామ పరిసరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతుండటం, పశువులకు రక్షణ లేకుండా పోవడం, నీటి కాలుష్యం ఏర్పడటం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారని, టూరిజం కారణంగా తమ జీవన విధానంపై ప్రతికూల ప్రభావం పడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రంపచోడవరం మండలం బోలగొండ గ్రామానికి చెందిన విండెల కాంతమ్మ  తనకు వాహన లోన్ ఇప్పిస్తామని నమ్మించి మోసం చేసినట్లు చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. గ్రామ ప్రజలు తెలిపిన సమస్యలపై చర్యలు తీసుకుంటామని చైర్మన్ ప్రజలకు హామీ ఇచ్చారు.

## కాచవరంలో నూతన పుష్కర్‌ఘాటు ఏర్పాటు చేయాలని ఐటీడీఏ పీవో కి వినతి



**చింతూరు, మేజర్ న్యూస్ :** 2027 లో రానున్న గోదావరి పుష్కరాల దృష్ట్యా కూనవరం మండలం కాచవరం గ్రామంలో కొత్త పుష్కర ఘాట్ ఏర్పాటు చేయాలని ఐటిడిఎ పిఓ శుభం నొక్వాల్ కి పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి గడేసుల రంజిత్ కుమార్ వినతి పత్రం శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ  2015లో జరిగిన గోదావరి పుష్కరాల కంటే ఈ సారి 2027లో వచ్చే గోదావరి పుష్కరాలను కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్మాత్మకంగా తీసుకుని జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌కు మంచి పేరు తెచ్చే విధంగా ఏర్పాట్లను ఒక సంవత్సరం ముందు నుండే పక్కగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళుతుంది అన్నారు. ఈ తరుణంలో గత పుష్కరాల కంటే ఈసారి గోదావరి పుష్కరాలకు భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరవుతారని, ఆ భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకుని కాచవరం గ్రామానికి నూతన పుష్కర ఘాట్ మంజూరు చెయ్యాలని పిఓ శుభం నొక్వాల్ కి వినతి పత్రం అందజేసినట్టు తెలియజేశారు. దీనికి పిఓ సానుకూలంగా స్పందించి  క్షేత్రస్థాయిలో పరిశీలనకు వస్తానని తెలియచేయడం జరిగింది.

## పకడ్బందీ షార్ట్ ఫిలింకు మూడో బహుమతి



**సామర్లకోట,మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన షార్ట్‌ఫిలిం కాంటెస్టో సామర్లకోటకు చెందిన 11వ సచివాలయం కార్యదర్శి వేదాంతం రాంగోపాల్ దర్శకత్వంలో నిర్మించిన పకడ్బందీ షార్ట్ ఫిలిం మూడో బహుమతి లభించింది.

ఈ షార్ట్ ఫిలింలో నటించిన వారికి ఎస్పి కృతజ్ఞతలు తెలియజేసినారు. నటించిన వారు కర్రీ ప్రభాకర్, కర్రి బాబురావు, సేపెని సురేష్, విన్నకోట యమున దేవి, విన్నకోట జోష్ణ, విన్నకోట కుసుమాంజలి అవనపు నాగమణి, అవనాపు విజయ్ కుమార్, ఉజ్వల, ద్వివిక, బాలాంత్రపు లక్ష్మి, గిడుతూరి శీను పి వి, రమణ, కెమెరామెన్ యు ఆనంద్, శేఖర్ మొదలైన వారు పాల్గొన్నారు.